శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 27 ఆగస్టు 2022

'నా సేన కోసం నా వంతు'

కార్యక్రమంలో భాగస్వాములవుదాం

★ జనసేనకు స్వచ్ఛందంగా విరాళాలు అందిద్దాం

★ జనసేన పిఏసీ సభ్యులు శ్రీ కొణిదెల నాగబాబు

శతఘ్ని న్యూస్: కుల, మతాలకు అతీతంగా ప్రజా శ్రేయస్సు కోసం, ప్రజల పక్షాన నిలబడి పని చేస్తోన్న జనసేనకు అండగా నిలిచేందుకు 'నా సేన కోసం నా వంతు' కార్యక్రమంలో భాగస్వాములై జనసేనకు స్వచ్ఛంద విరాళాలు అందించే వారికి అవగాహన కల్పించాలని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడు శ్రీ కొణిదెల నాగబాబు గారు స్పష్టం చేశారు. గురువారం జనసేన కేంద్ర కార్యాలయంలో నాగబాబు గారు 7288040505 @icici అనే UPI ఐడికి స్వచ్ఛందంగా విరాళం అందించి 'నా సేన కోసం నా వంతు' ప్రచార కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగబాబు గారు మాట్లాడుతూ.. స్వశక్తినే నమ్ముకుని జనసేన పార్టీ స్థాపించిన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఇప్పటి వరకూ తమ స్వార్జితంతోనే పార్టీని నడిపిస్తున్నారని, స్వచ్ఛంద విరాళాల ద్వారా తోడ్పాటు అందిస్తే పార్టీ కార్యక్రమాల నిర్వహణకు ఉపయోగకరం అవుతుందన్నారు. పార్టీకి అండగా మన వంతు బాధ్యతగా విరాళాలు అందించేందుకు రూపొందించిన కార్యక్రమమని తెలిపారు. ప్రతీ జన సైనికుడిని, వీర మహిళను కుటుంబ సభ్యులుగా భావించే శ్రీ పవన్ కళ్యాణ్ గారిని మనమూ కుటుంబ సభ్యుడిగా భావించి అండగా నిలబడదామని వెల్లడించారు. భవిష్యత్తు తరాల ప్రయోజనం కోసం పనిచేస్తున్న జనసేనకు స్వచ్ఛందగా విరాళాలు ఇచ్చి ప్రోత్సాహిద్దామన్నారు.



★ నా సేన కోసం నా వంతు ప్రత్యేక కమిటీ

నా సేన కోసం నా వంతు కార్యక్రమం నిర్వహణ కోసం 32 మందితో కూడిన కమిటీని శ్రీ నాగబాబు గారు గురువారం ప్రకటించారు. కమిటీ చైర్మన్ గా శ్రీ బొంగునూరి మహేందర్ రెడ్డి, కన్వీనర్ గా శ్రీ తాళ్లూరి రామ్, కో కన్వీనర్లుగా శ్రీమతి రుక్మిణీ కోట, శ్రీ టి.సి.వరుణ్, కో ఆర్డినేషన్ కమిటీలో సోషల్ మీడియా విభాగం నుంచి శ్రీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఐ.టీ. విభాగం నుంచి శ్రీ పసుపులేటి సంజీవ్, మరికొందరు ఎన్.ఆర్.ఐ. శ్రీ భాస్కర్, శ్రీ సాయి రాజ్ కె., శ్రీ సతీశ్ రెడ్డి, శ్రీ క్రాంతి కిరణ్, శ్రీ పవన్ కిషోర్, శ్రీ గిరిధర్, శ్రీ రవి కుమార్, ఏరియా కో ఆర్డినేటర్లుగా ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి ముఖ్యమైన సభ్యులు ఉంటారని నాగబాబు గారు చెప్పారు. క్షేత్రస్థాయిలో పార్టీ కోసం పనిచేస్తున్న అందరితో మమేకమై ఈ కార్యక్రమం నిర్వహించాలని కమిటీ సభ్యులకు సూచించారు. 3.5 లక్షల జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులు, ఐటీ విభాగం, స్వచ్ఛందంగా పని చేస్తున్న సోషల్ మీడియా విభాగం, జనసేన ఎన్.ఆర్.ఐ. విభాగం, జిల్లా, అసెంబ్లీ, మండల, వార్డు ఇంఛార్జిలు, జనసేన పార్టీ వివిధ అనుబంధ విభాగాలు, వైద్యులు, వ్యాపారస్తులు, వీరమహిళా విభాగం, గృహిణులు, మహిళా ఉద్యోగులు, యువత, విద్యార్థులు, జనసేన పార్టీ శతగ్ని, పార్టీ అధికార ప్రతినిధులు తదితర విభాగాలు ఈ కార్యక్రమంలో భాగస్వాములుగా ఉంటారన్నారు. జనసేన పార్టీ బ్యాంక్ ఖాతాకు అనుసంధానం అయిన 7288040505 @ icici అనే UPI ఐడి (గూగుల్ పే, ఫోన్ పే, పేటీఎమ్) ప్రక్రియ ద్వారా చాలా సులభంగా కనీసం రూ.10 నుంచి ఎంత మొత్తాన్నైనా పార్టీకి విరాళంగా అందించవచ్చని వెల్లడించారు.

అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న పంతం నానాజీ

శతఘ్ని న్యూస్: కాకినాడ రూరల్, పౌర సంక్షేమ సంఘము ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా కేంద్రం విస్తరణ మరియు 12 ఏళ్లుగా ఎన్నికలు లేని తూరంగి, రమణయ్య పేట, ఇంద్రపాలెం, చీడీగ, వాకలపూడి, వలసపాకల గ్రామాలు, మరియు 42, 48 డివిజన్ లలో ఎన్నికలు జరపాలని తీర్మానం చేసే కాకినాడ రూరల్, నగర ప్రతినిధుల అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న జనసేన పార్టీ పిఏసి సభ్యులు మరియు కాకినాడ రూరల్ ఇంచార్జ్ పంతం నానాజీ.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం



శనివారం, 27 ఆగస్టు 2022



మారుమూల గ్రామాల్లో ఉండే సామాన్య జనసైనికుడు చేసే కార్యక్రమాలను సైతం బాహ్యప్రపంచానికి తెలియజేయడానికి మరియు వారి గళాన్ని వినిపించడానికి మీ ముందుకు వచ్చింది శతఘ్ని న్యూస్. కావున మీ అందరూ జనసైనికులు చేసే కార్యక్రమాలను మా వాట్సప్ నంబర్ కు పంపించండి. మీరు పంపించే కార్యక్రమాలను మా వెబ్ సైట్, ఈ-పేపర్ మరియు ఛానల్ లో ప్రచురించడం జరుగుతుంది.

మా వాట్సప్ నంబర్: 94401 76789

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 27 ఆగస్టు 2022

జనసేన నాయకులను ఆహ్వానించిన బత్తుల

మహా రక్తదాన శిబిరానికి రాష్ట్ర మరియు జిల్లా స్థాయి నాయకులకు ఆహ్వానం

శతఘ్ని న్యూస్: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు పురస్కరించుకుని ఈనెల 29న రాజానగరం నియోజకవర్గం గాదరాడ గ్రామంలో బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో జరిగే "మహా రక్తదాన శిబిరం" కార్యక్రమానికి జనసేన పార్టీ రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి నాయకులు గంటా స్వరూప దేవి, ప్రియా సౌజన్య, పితాని బాలకృష్ణ, బండారు శ్రీనివాస్, లింగోలు పండు, యాళ్ళ నాగ సతీష్, పోలిశెట్టి నాగ మానస ఇతర ముఖ్య నాయకుల్ని కలిసి ఆహ్వానించడం జరిగింది. నాయకులందరు ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రం విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజానగరం నియోజకవర్గ నాయకులు మేడిశెట్టి శివరాం, కిమిడి శ్రీరామ్, గుల్లింకల లోవరాజు, మట్ట వెంకటేశ్, మద్దిరెడ్డి బాబులు, అడ్డాల శ్రీను, అరిగెల రామకృష్ణ, ఇవూరి శ్రీనివాస్, చిట్టిప్రోలు సత్తిబాబు, బోయిడి వెంకటేష్, కర్రి దొరబాబు, మన్యం శ్రీను, కమిడి సత్తిబాబు, డి.ఎం.ఎస్ న్యూస్ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

కులాలను కలిపేవిధానం సిద్ధాంతంతో సమావేశం

శతఘ్ని న్యూస్: ఎచ్చెర్ల నియోజకవర్గం, లావేరు మండలం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వారోత్సవాల్లో భాగంగా మొదటిరోజు జనసేన పార్టీ ఏడు సిద్ధాంతాల్లో మొదటి సిద్ధాంతం అయినటువంటి కులాలను కలిపే ఆలోచనలో భాగంగా శుక్రవారం సాయంత్రం గోవిందపురం పంచాయితీ భరిణికాం గ్రామంలో జరిగినటువంటి కులాలకు అతీతంగా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎచ్చెర్ల నియోజకవర్గం జనసేన నాయకురాలు శ్రీమతి కాంతిశ్రీ మాట్లాడుతూ జనసేన పార్టీకి కులాలు మతాలు ఉండవని ప్రజలందరూ సమానమని వివరించి చెప్పడం జరిగింది. ఇది విన్న ఆ గ్రామ ప్రజలు ఎన్నో పార్టీలను చూసాం కానీ ఇటువంటి గొప్ప ఆలోచనలు కలిగిన పార్టీకి మేమంతా వెంట ఉంటామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రాజేష్, బాబాజీ, కోటి, గొల్లబాబు, నీలం నాయుడు, ధర్మ, శ్రీను, పవన్, నాయుడు అసిరి నాయుడు, శ్రీను మరియు గ్రామ జనసైనికులు పాల్గొన్నారు.

జనంకోసం జనసేన 271వ రోజు

శతఘ్ని న్యూస్: జగ్గంపేట నియోజకవర్గం, జనంకోసం జనసేన 271వ రోజు జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పాటంశెట్టి శ్రీదేవిసూర్యచంద్ర ఆధ్వర్యంలో జనసేన వనరక్షణలో భాగంగా దానిమ్మ మొక్కల పంపిణీ కార్యక్రమం జగ్గంపేట మండలం జగ్గంపేట గ్రామంలోను మరియు గండేపల్లి మండలం నీలాద్రిరావుపేట గ్రామంలోను జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 800 మొక్కలు పంచడం జరిగింది. మొత్తం 38600 దానిమ్మ మొక్కల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన తూర్పుగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి బుదిరెడ్డి శ్రీనివాస్, జగ్గంపేట మండల అధ్యక్షులు మరిశే రామకృష్ణ, జగ్గంపేట మండల మహిళా కమిటీ అధ్యక్షురాలు లంకపల్లి భవాని, జగ్గంపేట మండల బిసి సెల్ అధ్యక్షులు రేచిపూడి వీరబాబు, జగ్గంపేట మండల యువత అధ్యక్షులు మొగిలి గంగాధర్, జగ్గంపేట మండల ఉపాధ్యక్షులు తోలాటి ఆదినారాయణ, జగ్గంపేట మండల అధికార ప్రతినిధి పాలిశెట్టి సతీష్, జగ్గంపేట మండల ప్రధాన కార్యదర్శి గండికోట వీరపాండు, జగ్గంపేట మండల కార్యదర్శి కర్రి గాంధీ, జగ్గంపేట మండల కార్యదర్శి మానెల్తి దుర్గాప్రసాద్, గండేపల్లి మండల సంయుక్త కార్యదర్శి కారుకొండ విజయ్ కుమార్, రామవరం ఎంపిటిసి దొడ్డ శ్రీను, జగ్గంపేట పట్టణ అధ్యక్షులు గవర సుధాకర్, పవిడిశెట్టి సాయిచంద్ర (బుజ్జి), కోడూరి నాని, కర్రి చందు, నీలాద్రిరావుపేట నుండి పితాని వీరబాబు, దూది శ్రీనివాస్, నేదూరి సాయి, మల్లిశాల నుండి వట్టికూటి దుర్గాప్రసాద్, సగరపేట నుండి గాది చిన్న అప్పన్న, గాది పెద్ద అప్పన్న, నక్కా దుర్గారావు, గాది శ్రీను, పెనుబోలు నాగరాజు, జె.కొత్తూరు నుండి గ్రామ అధ్యక్షులు గుంటముక్కల మధు, మామిడాడ నుండి గ్రామ అధ్యక్షులు దెయ్యాల భద్ర, రామవరం నుండి అడపా రాంబాబు, గుర్రప్పాలెం నుండి అక్కిరెడ్డి రాజా, పడాల రాజు, మానెల్తి గణేష్, కొండపల్లి వీరబాబు, గోనేడ నుండి నల్లంశెట్టి చిట్టిబాబు, వల్లభశెట్టి నాని, బూరుగుపూడి నుండి కోడి గంగాధర్ మరియు జనంకోసం జనసేన కార్యక్రమంలో భాగంగా 270వ రోజు జగ్గంపేట గ్రామంలో ఎంతో ప్రేమానురాగాలతో ఆతిథ్యం అందించిన పరిమళ వెంకన్న కుటుంబ సభ్యులకు జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పాటంశెట్టి శ్రీదేవిసూర్యచంద్ర హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 27 ఆగస్టు 2022



వైసీపీ పాలనలో చిరు వ్యాపారులు చితికిపోతున్నారు

* ఫిష్ మార్కెట్ లో దుకాణాల మధ్య నడిచే చోటేది?
* అస్థవ్యస్థమైన పాలనతో ప్రజ అవస్థలు
* 22వ రోజు జనసేన పోరుబాటలో శ్రీ రెడ్డి అప్పలనాయుడు

శతఘ్ని న్యూస్: వైసీపీ ప్రభుత్వ అస్థవ్యస్త పరిపాలనతో అన్ని వర్గాల ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని ఏలూరు నియోజకవర్గం ఇంఛార్జ్ శ్రీ రెడ్డి అప్పలనాయుడు అన్నారు. చిరు వ్యాపారులకు అనుకూలమైన పరిస్థితులు కల్పించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమయ్యిందని తెలిపారు. ఏలూరు నగరంలో నిర్వహిస్తున్న జనసేన పోరుబాటలో భాగంగా 22వ రోజు న్యూ ఫిష్ మార్కెట్ వ్యాపారుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. జనసేన సిద్ధాంతాలను ఈ సందర్భంగా వారికి వివరించారు. అనంతరం శ్రీ రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ.. దుకాణాల మధ్య కనీసం ప్రజలు నడిచేందుకు దారిలేకుండా ఇదేం నిర్మాణం అంటూ అసహనం వ్యక్తం చేశారు. పాలకులకు పరిపాలనా దక్షత లేకపోవడమే యంత్రాంగం పని తీరుకు అద్దం పడుతోందన్నారు. అభివృద్ధి పక్కనపెట్టి ఆశీల వసూళ్ల పేరిట వ్యాపారస్తులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండపడ్డారు. సమస్యలు చెబితే మాత్రం మున్సిపల్ సిబ్బంది పట్టించుకోవడం లేదని, న్యూ ఫిష్ మార్కెట్ వ్యాపారుల సమస్యలపై జనసేన పార్టీ తరపున పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నగర అధ్యక్షులు శ్రీ నగిరెడ్డి కాశీ నరేష్, మండల అధ్యక్షులు శ్రీ వీరంకి పండు, ప్రధాన కార్యదర్శి శ్రీ సరిది రాజేష్, ఫ్యాన్స్ ప్రెసిడెంట్ శ్రీ దోసపర్తి రాజు, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ శ్రీ రవి, జాయింట్ సెక్రటరీ శ్రీ ఎట్రించి ధర్మేంద్ర, పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

జనసేన జన జాగృతి యాత్ర

శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం, రాజానగరం మండలం పల్లకడియం గ్రామంలో 5వ రోజు జన జాగృతి యాత్ర నిర్వహించడం జరిగింది. ప్రజల ఆదరణతో ముందుకు సాగుతున్న ఈ కార్యక్రమం రాజానగరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ మేడ గురుదత్ ప్రసాద్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా స్వరూప కీలకపాత్ర వహిస్తున్న ఈ తేనిటీ విందు కార్యక్రమంలో రాజానగరం మండలం అధ్యక్షులు బత్తిన వెంకన్న దొర ఆధ్వర్యంలో వేమవరురపు వెంకటేష్, వేమవరపు సుబ్రహ్మణ్యం, ఇజ్జిన చంటి, బొర్రా చిన్నబాబు, మళ్ళిమోగ్గల సాయిబాబు, నాగావరుపు భానుశంకర్, బొబ్బరడా వాసు, అడబాల సత్యనారాయణ, అడబాల హరి, సుంకర బాబ్జి, తెలగంశెట్టి శివ, ముక్క రాంబాబు లు జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలను, సిద్ధాంతాలను గ్రామంలోని ప్రజలకు వివరిస్తూ జనసేన పార్టీ గుర్తు అయిన గ్లాజు గ్లాసుతో తేనీటిని ఇవ్వడం జరిగింది. దానికి ప్రజలందరూ సహకరించి ఈసారి జనసేన పార్టీని ఆశీర్వదించాలని, పవన్ కళ్యాణ్ కి ఒక అవకాశం ఇచ్చి జనసేన ప్రభుత్వాన్ని స్థాపించాలని, గ్రామంలో ప్రతి ఒక్కరిని అభ్యర్థిస్తూ జనసేన షణ్ముఖ ముద్రించిన కరపత్రం పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో కానవరంలో భారీ ఎత్తున వీరమహిళలు, నాయకులు, జనసైనికులు పాల్గొనడం జరిగింది.

జనసేన సంకల్ప పాదయాత్ర కోసం జనసేన సమావేశం

శతఘ్ని న్యూస్: అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట, సెప్టెంబర్ 2వ తారీఖున జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి బండారు శ్రీనివాస్ చేయబోయే జనసేన సంకల్ప పాదయాత్ర గురించి శుక్రవారం కొత్తపేట మండల జనసేన నాయకులు కార్యకర్తలు వీర మహిళలు జనసైనికులు అందరితో కలిసి పాదయాత్ర కార్యాచరణ పై చర్చించేందుకు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో జనసేన నాయకులు, వీరమహిళలు మరియు జనసైనికులు పాల్గొనడం జరిగింది.

జనసేనాని పుట్టినరోజు సందర్భంగా చీపురుపల్లి జనసేన ఆత్మీయ సమావేశం

శతఘ్ని న్యూస్: చీపురుపల్లి నియోజకవర్గం, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్, పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 2వ తేదీన జరిగే కార్యక్రమాలు అనేవి ఏంచేద్దాం, ఎలాచేద్దాం అనే అంశంపై శుక్రవారం నాలుగు మండలాల జనసేన నాయకులు మరియు జనసైనికులతో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భందా అందరూ వచ్చి వారి యొక్క సలహాలు, సూచనలు ఇచ్చినందుకు అందరకీ ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

తోకలపల్లి గ్రామంలో త్రాగు నీరు సరఫరా చేసిన జనసేన

శతఘ్ని న్యూస్: ఉంగుటూరు, నిడమర్రు మండలం కొల్లేరు ప్రాంతం అయిన తోకలపల్లి గ్రామంలో ప్రజలు త్రాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నారని జనసైనికులు తెలుపగా వెంటనే స్పందించి శుక్రవారం, శ్రీ లక్ష్మి నారాయణ ఫౌండేషన్ ట్యాంకర్ ద్వారా ప్రతి ఇంటికి త్రాగు నీరును సరఫరా చేసిన జనసేన పార్టీ ఉంగుటూరు నియోజకవర్గ ఇంచార్జ్ పత్సమట్ల ధర్మరాజు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

స్పందించిన గుంటూరు కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి గారికి కృతజ్ఞతలు

ఎదిరించేవాడు లేకపోతే బెదిరించే వాడిదే రాజ్యం అవుతుంది అన్నట్లుగా వ్యవహరిస్తున్న ఈ ప్రభుత్వంలో నాలుగు నెలల నుండి వార్డు, గ్రామ వాలంటరీలకు వేతనాలు అందక ఇబ్బందులకు గురవుతున్న సమస్య జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీ చిల్లపల్లి శ్రీనివాసరావు గారి దృష్టికి రాగా మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి వాలంటరీలకు ఆపిన నాలుగు నెలల వేతనాలు అతి త్వరగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ విషయం పై స్పందించిన గుంటూరు కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి గారు జీతాలు వెంటనే ఇవ్వాలని సంబంధించిన పై అధికారులకు ఆదేశించారు. ఈ సమస్య మీ దృష్టికి వచ్చిన ఎమ్మటే స్పందించినందుకు గుంటూరు కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి గారి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ కార్యాలయం

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 27 ఆగస్టు 2022



జనసేన జనజాగృతి యాత్ర 4వ రోజు

శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం, రాజానగరం మండలం కానవరం గ్రామంలో 4వ రోజు జన జాగృతి యాత్ర నిర్వహించడం జరిగింది. ప్రజల ఆదరణతో ముందుకు సాగుతున్న ఈ కార్యక్రమం రాజానగరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ మేడ గురుదత్ ప్రసాద్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా స్వరూప కీలకపాత్ర వహిస్తున్న ఈ తేనిటీ విందు కార్యక్రమంలో రాజానగరం మండలం అధ్యక్షులు బత్తిన వెంకన్న దొర ఆధ్వర్యంలో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలను, సిద్ధాంతాలను గ్రామంలోని ప్రజలకు వివరిస్తూ జనసేన పార్టీ గుర్తు అయిన గ్లాజు గ్లాసుతో తేనీటిని ఇవ్వడం జరిగింది. దానికి ప్రజలందరూ సహకరించి ఈసారి జనసేన పార్టీని ఆశీర్వదించాలని, పవన్ కళ్యాణ్ కి ఒక అవకాశం ఇచ్చి జనసేన ప్రభుత్వాన్ని స్థాపించాలని, గ్రామంలో ప్రతి ఒక్కరిని అభ్యర్థిస్తూ జనసేన షణ్ముఖ ముద్రించిన కరపత్రం పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో కానవరంలో భారీ ఎత్తున వీరమహిళలు, నాయకులు, జనసైనికులు పాల్గొనడం జరిగింది.

ఘనంగా రాజోలు జనసేన నాయకులు కోళ్ళ బాబీ పుట్టినరోజు వేడుకలు

శతఘ్ని న్యూస్: అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాజోలులో చెవిటి, మూగ పాఠశాలలో రాజోలు మండల జనసేన అధ్యక్షులు సూరిశెట్టి శ్రీను అధ్యక్షతన జనసేన యువ నాయకులు కోళ్ళ బాబీ పుట్టినరోజు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పిల్లలకు భోజనాలు ఏర్పాటు చేసి అనంతరం జిల్లా అధ్యక్షులు గుండబత్తుల తాతాజీ మరియు సూరిశెట్టి శ్రీను కలిసి కేక్ కట్ చెయ్యటం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజోలు గ్రామ శాఖ అధ్యక్షులు కాట్న రాజు, రాజోలు టౌన్ ప్రెసిడెంట్ యర్రంశెట్టి బాబీ, ఉల్లిశెట్టి అన్నపూర్ణ, ఉల్లంపర్తి దర్శనం, సాధనల వెంకన్నబాబు, రేఖపల్లి శ్రీను, చింత ప్రసాద్, కిరణ్, బద్రి, సాయి జనసైనికులు పాల్గొన్నారు.

జనసేనలో చేరిన కొవ్వాడలంక యువత

శతఘ్ని న్యూస్: కైకలూరు, మండవల్లి మండలం, కొవ్వాడలంక గ్రామానికి చెందిన 50 మంది యువత కైకలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఎన్నికలు ఇన్చార్జిలు కొల్లి వరప్రసాద్(బాబీ), నల్లగోపుల చలపతి, వీర మహిళ తోట లక్ష్మి ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. శుక్రవారం కైకలూరు పట్నంలోని నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయానికి కొవ్వాడలంక యువత పార్టీలో చేరడానికి విచ్చేయగా పార్టీ కండువా కప్పి జనసేన నాయకులు యువతను ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన యువత మాట్లాడుతూ జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలకు ఆశయాలకు ఆకర్షితులై పార్టీలో చేరామన్నారు. అదేవిధంగా కైకలూరు నియోజకవర్గంలో జనసేన నాయకులు ప్రజా సమస్యలపై నిరంతరం ప్రశ్నించడం పట్ల ఆకర్షితులమయ్యామన్నారు. ఈ సందర్భంగా కైకలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఎన్నికల ఇన్చార్జులు కొల్లి వరప్రసాద్, నల్లగోపుల చలపతి, తోట లక్ష్మి మాట్లాడుతూ కొల్లేరు గ్రామాల నుండి ఇంత పెద్ద ఎత్తున జనసేన పార్టీలో చేరడం మంచి శుభ పరిణామం అన్నారు. కొల్లేరు సమస్యల పరిష్కారం పవన్ కళ్యాణ్ తోనే సాధ్యమవుతుందన్నారు. కైకలూరు నియోజకవర్గంలో పార్టీ బలోపేతం దిశగా ముందుకు తీసుకుని వెళ్తామని, అదేవిధంగా రాబోవు ఎన్నికల్లో పార్టీని గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తూ అలాగే నిత్యం ప్రజా సమస్యలపై పోరాడతూ వారి సమస్యల పరిష్కార దిశగా ముందుకెళ్తుమన్నారు. అనంతరం నిస్వార్థ సేవకు నిదర్శనమైన మదర్ తెరిస్సా జయంతిని పురస్కరించుకుని పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కైకలూరు మండల పార్టీ ఉపాధ్యక్షురాలు సొంటి రాజేశ్వరి, కేశన సంజన, యువ నాయకులు కొటికలపూడి ఈశ్వర్ నాయుడు, ముత్యాల తరుణ్, తోట కార్తీక్ ప్రసాద్, ఘంటసాల జయంత్ తదితరులు పాల్గొన్నారు.

బోడపాటి శివదత్ జన్మదినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి: నక్కపల్లి జనసేన

శతఘ్ని న్యూస్: పాయకరావుపేట, యంగ్ & డైనమిక్ లీడర్ గౌరవనీయులు జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ జన్మదినోత్సవము ఈనెల ఆగస్టు 27 తేదీన కాబట్టి పాయకరావుపేట నియోజకవర్గ జనసేన కార్యకర్తలందరి సమక్షంలో ఘనంగా జన్మదిన వేడుకలు నక్కపల్లి సుబ్బరామిరెడ్డి కళ్యాణమండపంలో నిర్వహించనున్నారు కాబట్టి నాలుగు మండలాల జనసైనికులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేస్తారని కోరుతున్నాముని పాయకరావుపేట నియోజకవర్గం, నక్కపల్లి మండల జనసేన పార్టీ పిలుపునివ్వడం జరిగింది.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 27 ఆగస్టు 2022

కట్టు బానిసలుగా వైసీపీ కాపు నేతలు

పదవుల కోసం వ్యక్తిత్వాన్ని చంపుకొని జీవచ్ఛవంలా బ్రతుకుతున్న మంత్రులు
ఆత్మాభిమానం, ఆత్మగౌరవాన్ని ముఖ్యమంత్రి కాళ్ళ దగ్గర తాకట్టు పెట్టిన వైసీపీ కాపు నేతలు
చరిత్ర హీనులుగా, శిఖండుల్లా మారిన కాపు వైసీపీ నేతలు
వైసీపీ కాపు నేతలపై విరుచుకుబడ్డ జిల్లా కాపు యువ నాయకులు ఆళ్ళ హరి

శతఘ్ని న్యూస్: గుంటూరు, తుచ్ఛమైన పదవుల కోసం తమ ఆత్మాభిమానాన్ని, ఆత్మ గౌరవాన్ని ముఖ్యమంత్రి కాళ్ళ దగ్గర పెట్టి వైసీపీలోని కాపు నేతలు కట్టు బానిసల్లా బ్రతుకుతున్నారని, వీరిని కాపు జాతి క్షమించదని జిల్లా కాపు యువత అధ్యక్షుడు ఆళ్ళ హరి అన్నారు. జనసేన పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు, కాపు మంత్రులకు బానిస సంకెళ్ళ నించి విముక్తి చేసి వారికి మంచి బుద్ధి ప్రసాదించమని శ్రీనివాసరావుతోటలోని ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు కన్నెగంటి హనుమంతు విగ్రహానికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ... దాదాపు కోటీ నలభై లక్షల మందికి పైగా ఉన్న కాపు జనాభాలో తమకు బానిసల్లా ఉండేవారిని, తమ బూట్లు నాకేవారిని ఎన్నుకొని వారికి పదవులు ఇచ్చి కాపు జాతిని విచ్ఛిన్నం చేసే కుట్రకు ముఖ్యమంత్రి తెరతీసారని ధ్వజమెత్తారు. వైసీపీ ప్రభుత్వం కాపులకు ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా నెరవేర్చక పోయినా ముఖ్యమంత్రిని అడిగే దమ్ము ధైర్యం లేని కాపు నేతలు పవన్ కళ్యాణ్ ని తిట్టేందుకు మాత్రం సిగ్గు, శరాన్ని వదిలేసి మీడియా ముందుకు వస్తున్నారని దుయ్యబట్టారు. 32000 కోట్లు కాపు సంక్షేమానికి ఖర్చు చేసినట్లు వైసీపీ నేతలు చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. కాపు యువతకు ఉపాధి కల్పించేందుకు సంవత్సరానికి 2000 కోట్లు ఇస్తానన్న వాటికే దిక్కులేనప్పుడు అన్ని కోట్లు ఎలా ఖర్చు చేశారో చెప్పాలన్నారు. వివిధ పథకాల పేరుతో ఖర్చు పెట్టమని చెబుతూ మరోసారి కాపుల్ని మోసం చేయాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విదేశీ విద్య కోసం విదేశాలకు వెళ్లిన సుమారు 1150 మంది కాపు విద్యార్థులు నరకం అనుభవిస్తున్నారని, వారిని ఆదుకునేందుకు కనీస ప్రయత్నం చేయని కాపు నేతలు కాపు ద్రోహులుగా చరిత్రలో నిలిచిపోతారని విమర్శించారు. కాపుల జీవితాలతో చెలగాట మాడితే పుట్టగతులుండవని వైసీపీ నేతల్ని హెచ్చరించారు. నగర జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు చింతా రాజు మాట్లాడుతూ కాపుల్ని విభజించు పాలించు సిద్ధాంతంతో ఇన్నాళ్లు మోసం చేసారని, ఇప్పుడు వైసీపీ కూడా అవే కుట్రలను కొనసాగిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పౌరుషం లేని వాళ్ళని, సిగ్గూ శరం వదిలేసి వ్యక్తిత్వం లేకుండా బ్రతికే కొంతమంది కాపుల్ని శిఖండుల్లా అడ్డుపెట్టుకొని వైసీపీ రాజకీయాలు చేస్తుందని మండిపడ్డారు. మీరు బానిసలుగా బ్రతకండి కానీ కులానికి మాత్రం మీ బానిసత్వాన్ని అంటగట్టకండి అంటూ కాపు నేతల్ని హెచ్చరించారు. ఇంకోసారి పవన్ కళ్యాణ్ పై కాపు జాతిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని తగిన రీతిలో బుద్ధి చెబుతామని హెచ్చరించారు. అనంతరం పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు , మంత్రులు అంబటి రాంబాబు, గుడివాడ అమర్నాథ్, దాడిశెట్టి రాజా చిత్ర పటాలను చెప్పులతో కొట్టారు. ఈ కార్యక్రమంలో చెన్నా పోతురాజు, రవీంద్ర, షర్ఫుద్దీన్, లక్ష్మీశెట్టి నాని, బుడంపాడు కోటి, ఇళ్ల శేషు, బాషా, రాము, హేమంత్, సుబ్బారావు, సాంబశివరావు, చిరంజీవి, నండూరి స్వామి, తిరుపతిరావు, సాయి, తేజ తదితరులు పాల్గొన్నారు.

నరసరావుపేట జనసేన పార్టీ ఆధ్వర్యంలో మాతృమూర్తి మదర్ థెరిస్సా జయంతి వేడుకలు

శతఘ్ని న్యూస్: నరసరావుపేట జనసేన పార్టీ ఆధ్వర్యంలో సయ్యద్ జిలాని గారి నాయకత్వంలో. భారతరత్న మాతృమూర్తి మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా స్థానిక లాల్ బహుదూర్ కూరగాయల మార్కెట్ సెంటర్లో మదర్ థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జనసేన పార్టీ కార్యాలయంలో. మదర్ తెరిసా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సయ్యద్ జిలాని, నాయకులు మాట్లాడుతూ... విదేశాల్లో పుట్టిన మదర్ థెరిస్సా భారత పౌరసత్వం పొంది కోల్కతా 1950. సంవత్సరంలో మిషనరీ ఆఫ్ చారిటీ స్వచ్ఛంద సంస్థను నెలకొల్పి కోల్కతాలోని పీడిత పాడిత ప్రజలకు రోగులకు తాను సేవలను ఎంతో అందించారని, విద్యా, వైద్యం పేదవారికి అందాలని తను అందేలా కృషి చేసారని అన్నారు. ఆమె చేసిన సేవలు గాను భారత ప్రభుత్వం ఆమెకు నోబెల్ శాంతి బహుమతి మరియు దేశంలోనే అత్యున్నత పురస్కారం భారతరత్నతో ఆమెను సత్కరించింది. జనసేన పార్టీ కార్యకర్తలు అందరూ ఆమె అడుగుజాడల్లో నడవాలని ఆమె స్ఫూర్తిని అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జి వి ఎస్ ప్రసాద్, జిల్లా కార్యదర్శి అద్దేపల్లి ఆనంద్ బాబు, అబ్దుల్ రవూఫ్, కృష్ణంశెట్టి గోవిందు, బెల్లంకొండ అనిల్, సాంబశివరావు, ఆర్కే యాదవ్, వీరవల్లి వంశి, నాగుల్ మీరా, చిన్నపల్లి సాంబ, గుప్తా శ్రీకాంత్, మిరియాల సోము, ఎస్.డి గౌస్, దుర్గా కుమారి, మేడిశెట్టి రామారావు, తిరుమలశెట్టి శ్రీను, రాజా భరత్, విజయ్, రాముడు, యలమల కొండ, పోతంశెట్టి రాము, ఉల్లి చంటి, ధమలం కొండలు తదితరులు నివాళులర్పించారు.

గోళ్ళాపురం గ్రామ సమస్యల గురించి జనవాణిలో వినతిపత్రం

శతఘ్ని న్యూస్: తిరుపతిలో జరిగిన 4 వ విడత జనవాణి కార్యక్రమంలో భాగంగా గోళ్ళాపురం జనసైనికులు నవీన్ కుమార్, వై.బాబు ఈ కార్యక్రమంలో పాల్గొని గ్రామ ప్రధాన సమస్యలైన పరిశ్రమల నుండి గోళ్ళాపురం గ్రామంలోకి వదులుతున్న కలుషితపు గాలి సమస్య, కలిషితపు నీరు సమస్య, స్థానికులకు ఉద్యోగాల సమస్యల గురించి ఎన్నో అడ్డంకులను ఎదుకొన్ను చివరికి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మరియు జనసేన పీఏసి ఛైర్మెన్ నాదెండ్ల మనోహర్ లకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. వీటితో పాటు ఈ సమస్యల గురించి ఒక వీడియో కూడ ఇవ్వడం జరిగింది. గ్రామ సమస్యల గురించి పవన్ కళ్యాణ్ హిందూపురం నియోజకవర్గానికి వచ్చినప్పుడు పవన్ కళ్యాణ్ బలంగా మాట్లాడతారని నాదెండ్ల మనోహర్ చెప్పడం జరిగింది. గోళ్ళాపురం గ్రామ సమస్యలని పవన్ కళ్యాణ్ వరకు తీసుకెళ్లిన మడం వెనక్కి తిప్పని జనసైనికులైన నవీన్ కుమార్, వై బాబు లకు గోళ్ళాపురం గ్రామ జనసేన తరుపున అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు. అలాగే మాకు అన్ని విధాలుగా సహకరించిన హిందూపురం జనసేన ఇంచార్జి ఆకుల ఉమేష్ మరియు హిందూపురం జనసేన వీర మహిళ మని ప్రియ దలవతం ఇతర జనసేన నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రతి జనసైనికుడు పోరాట దీరులుగా తయారవుతూ, జనసేన పార్టీని ఇంకా ముందుకు తీసుకెళ్ళాలని కోరుకుంటున్నామని అన్నారు.

బొడ్లపాడు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మదర్ థెరిస్సా జయంతి వేడుకలు

శతఘ్ని న్యూస్: పాలకొండ, బొడ్లపాడు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మానవతామూర్తి మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా, బొడ్లపాడు స్కూల్ ఆవరణలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మదర్ థెరిస్సా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ జనసేన జానీ మాట్లాడుతూ... మదర్ థెరిస్సా చేసిన సేవలు గుర్తు చేసుకుంటూ ప్రజలు అనేకమైన కుష్టురోగులతో జీవిస్తూ ఉంటే సొంత కుటుంబ వ్యక్తులు కూడా ముట్టుకోలేని పరిస్థితులలో... నేనున్నాను అంటూ ముందుకు వచ్చి ఆ వ్యక్తులకు ఆమె చేసిన సేవా కార్యక్రమాలు నిజంగా ప్రతి ఒక్కరు కూడా అభినందించాల్సిన విషయం. భారతదేశంలో ఎంతమంది ఉన్న అలాంటి మాతృమూర్తిలా ప్రజలకు సేవ చేయడం చాలా కష్టమని అంతటి గొప్ప మంచివారు మదర్ థెరిస్సా అని గుర్తు చేసుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం వారాడ రాంబాబు మాస్టర్, బోనంగి వాసుదేవరావు మాస్టర్, ఏ యన్ యమ్ కళావతి, యమ్ యల్ హెచ్ పి పల్లవి స్కూల్ విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

సేవలో మదర్ థెరిస్సా మాకు స్ఫూర్తి

శతఘ్ని న్యూస్: మదర్ థెరిస్సా బర్త్ డే సందర్భంగా ఆమెను మరొకసారి గుర్తు చేసుకుంటూ... ఆమె చేసే సేవలు స్ఫూర్తిగా తీసుకొని మన వంతు కూడా సమాజానికి చేయాలని, మదర్ థెరిస్సా పేరు మనకు ప్రత్యేకంగా పరిచయం అవసరం లేని పేరు. ఎక్కడో వేరేదేశంలో పుట్టి మన భారత దేశానికి విచ్చేసి ఇక్కడ ఎందరో అభాగ్యులను తన అక్కున చేర్చుకుని గొప్ప మనసున్న తల్లిగా వారిని ఆదరించి, ఆఖరికి తన జీవితాన్ని వారి సేవ కోసం పణంగా పెట్టి ఒకానొక సమయంలో యాచన కూడా చేసిన మహోన్నత వ్యక్తి మదర్ థెరిసా. మంచి, మానవత్వం, దయాగుణం, సహాయతత్వం అనేవి ప్రతిఒక్క మనిషి అలవర్చుకోవాలని భగవంతుడు మనకు ఇంతటి గొప్ప జీవితాన్ని ఇచ్చింది ఎంతో కొంత పరులకు సహాయపడడానికే అని చెప్తుంటారు థెరిస్సా. తన జీవితాన్ని సేవకే అంకితం చేసారు. 1943లో ఏర్పడిన కరువు పరిస్థితులు కలకత్తా ప్రజల్లో ఎందరినో మరింత పేదవారిని చేసాయి. ఇక 1946లో కేవలం కాన్వెంట్ లో ఉపాధ్యురాలిగానే కాక తనవంతుగా ప్రజలకు సేవ చేయాలనీ తలచి తన సాంప్రదాయ లోరెటో అలవాటును వదిలి ఎంతో నిరాడంబరమైన నీలపు అంచుగల తెల్ల చీరను ధరించి, అనంతరం భారతదేశ పౌరసత్వం స్వీకరించి అక్కడి నుండి మురికివాడల్లోకి ప్రవేశించి పేద వారికి సేవ చేయడం ఆరంభించారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 27 ఆగస్టు 2022

పాడేరు జనసేన ఆత్మీయ సమావేశం

శతఘ్ని న్యూస్: అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు జనసేనపార్టీ జిల్లా కార్యాలయంలో పాడేరు, అరకు పార్లమెంట్ జనసేనపార్టీ ఇన్చార్జ్ డా.వంపురు గంగులయ్య అధ్యక్షతనలో జరిగినటువంటి జనసేన పార్టీ ఆత్మీయ సమావేశంలో పార్టీ యొక్క సిద్ధాంతాలపై ఆదివాసీ ప్రజల్లో చైతన్యం కల్పించడం పార్టీ సంస్థాగతంగా నిర్మాణానికి జనసైనికుల తక్షణ కర్తవ్యం, నియోజకవర్గం వారిగా పలు మండల నాయకుల ముఖ్య కార్యాచరణ ప్రణాళికలు, ఐ.టి (సోషల్ మీడియా) సమన్వయం. రాబోవు సెప్టెంబర్ 2 వ తేదీన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు నిర్వహణ ఇత్యాది విషాయాలను చర్చించుకోవడం జరిగింది. జనసైనికులు వీరమహిళలు, అభిమానులు జనసేనాని పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు సందర్భంగా 2వ తేదీన అశేష సంఖ్యలో పాల్గొనాలని అలాగే ఆరోజు చేపట్టబోయే పలు సేవా కార్యక్రమాల్లో మీ వంతుగా జనసేనతో భాగస్వామ్యం కావాలని కోరుతున్నామని తెలిపారు. ఈ ఆత్మీయ సమావేశంలో పాడేరు మండల అధ్యక్షులు నందోలి మురళి కృష్ణ, కొర్ర కమల్ హాసన్, సతక సత్యనారాయణ జి.మాడుగుల మండల అధ్యక్షులు మసాడి భీమన్న, ప్రధాన కార్యదర్శి గొంది మురళి, సంతోష్, కిల్లో అశోక్ మస్తాన్, పవన్, సాలేబు అశోక్, రమేష్ నాయుడు, ఈశ్వర్ నాయుడు, వివిధ మండల స్థాయి నాయకులు జనసైనికులు పాల్గొన్నారు.

గుంతకల్లు ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: గుంతకల్లు, జనసేన పార్టీ అధ్వర్యంలో శుక్రవారం గుంతకల్లు టౌన్ ఎస్.జే.పి ప్రభుత్వ పాఠశాలను సందర్శించి స్థానికంగా ఉండే సమస్యలను విద్యార్థుల ద్వారా తెలుసుకొని సమస్యల గురించి పాఠశాల యజమన్యంతో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా సంయుక్త కార్యదర్శి అరికేరి జీవన్ కుమార్, జిల్లా కర్యనిర్వహన కమిటి సభ్యుడు అమీర్ సొహేల్, హెన్రీ పాల్, విజయ్ కుమార్, మారుతి, బోయ విరేష్, ఆర్ సీ సురేష్, మహేష్, మణికంఠ, అరవింద్, సాయి తేజ, భరత్, తదితరులు పాల్గొన్నారు.

బోనకల్ శాంతి నిలయంలో మదర్ థెరిస్సా జయంతి వేడుకలు

శతఘ్ని న్యూస్: మదిర, బోనకల్, మానవ మాతృమూర్తి మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా బోనకల్ శాంతి నిలయంలో జనసేన మండల కమిటీ ఆధ్వర్యంలో పండ్లు పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా బోనకల్ మండల అధ్యక్షుడు తాళ్లూరి డేవిడ్ మాట్లాడుతూ... ప్రేమ, శాంతిని ఏర్పరుస్తూ ఈ ప్రపంచంలో ఐకమత్యానికి దారి చూపగలిగేది కేవలం పవిత్రమైన ప్రేమ అంటూ ఎంతో మంది అనాధలకు ప్రేమ పంచిన మథర్ థెరిస్సా జయంతి సందర్భంగా ఆ గొప్ప ప్రేమ మూర్తికి బోనకల్ మండల జనసేన పార్టీ తరపున ఘన నివాళిలు అర్పిస్తున్నామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం నాయకులు గంధం ఆనంద్, షేక్ జానీపాషా, సజ్జనపు భరత్ తదితరులు పాల్గొన్నారు.

మదిర, బోనకల్, మానవ మాతృమూర్తి మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా బోనకల్ శాంతి నిలయంలో జనసేన మండల కమిటీ ఆధ్వర్యంలో పండ్లు పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా బోనకల్ మండల అధ్యక్షుడు తాళ్లూరి డేవిడ్ మాట్లాడుతూ... ప్రేమ, శాంతిని ఏర్పరుస్తూ ఈ ప్రపంచంలో ఐకమత్యానికి దారి చూపగలిగేది కేవలం పవిత్రమైన ప్రేమ అంటూ ఎంతో మంది అనాధలకు ప్రేమ పంచిన మథర్ థెరిస్సా జయంతి సందర్భంగా ఆ గొప్ప ప్రేమ మూర్తికి బోనకల్ మండల జనసేన పార్టీ తరపున ఘన నివాళిలు అర్పిస్తున్నామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం నాయకులు గంధం ఆనంద్, షేక్ జానీపాషా, సజ్జనపు భరత్ తదితరులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యం భౌతిక కాయానికి నివాళులర్పించిన డా.యుగంధర్ పొన్న

శతఘ్ని న్యూస్: గంగాధర నెల్లూరు నియోజకవర్గం, వెదురుకుప్పం మండలం, పచ్చికాపల్లం పంచాయతీ, నక్కలంపల్లి గ్రామ నివాసి. డి.ఆర్.డి.ఏ డిపార్ట్మెంట్ లో కార్వేటి నగరం మండలంలో వెలుగు ఆఫిస్ లో విధులు నిర్వహిస్తూ ఆకస్మికంగా మృతి చెందిన సుబ్రహ్మణ్యం భౌతిక కాయానికి నివాళులు అర్పించిన నియోజకవర్గం జనసేన ఇంచార్జి డా.యుగంధర్ పొన్న మరియు జనసేన నాయకులు పాల్గొన్నారు.

జనంతో జనసేన కార్యక్రమం గంగంపేట గ్రామంలో 12వ రోజు

శతఘ్ని న్యూస్: ఆమదాలవలస నియోజకవర్గంలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో, జనసేన పార్టీ నాయకులు కొత్తకోట నాగేంద్ర, కోరుకొండ మల్లేశ్వరరావు, అంపిలి విక్రమ్ ఎంపిటిసి ఆధ్వర్యంలో జనంతో జనసేన కార్యక్రమంలో భాగముగా 12వ రోజు, గంగంపేట గ్రామంలో ప్రధాన సమస్య, మంచి నీటి బోరింగ్ పక్కన, డంపింగ్ చేయడం అదే విదంగా ఉన్న కాలువలు సరిగ్గా ఉపయోగించే విధానం రాకపోవడం. దీనిపై పంచాయతీ దృష్టి పెట్టాలి అని చెప్పడమే కాకుండా ఓట్లు వేసేటప్పుడు కాకుండా, ప్రజలకి ఆరోగ్యంగా ఉండడానికి మరియు గ్రామ అభివృద్ధికి కూడా ఇతర పార్టీలు ముందు ఉండాలని అదే విదంగా ఈ సమస్య త్వరలో పరిష్కారం అవుతుందిని జనసేన పార్టీ తరుపున మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శ్రీను, రమేష్, సంతోష్ నాయుడు, ప్రసాద్, కోమల్, జగదీశ్, అలానే గ్రామ నాయకులు ధనుంజయ్ అలానే పెద్దలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేసారు.

పార్వతీపురం జనసేన ఆధ్వర్యంలో జనసేనాని పుట్టినరోజు వారోత్సవాలు

శతఘ్ని న్యూస్: పార్వతీపురం, జనసేన పార్టీ వ్యవస్థాపకులు, జనసేనాని కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సెప్టెంబర్ 2, సందర్భంగా వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు జనసేన పార్టీ జిల్లా నాయకులు తెలిపారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ జిల్లా నాయకులు చందక అనిల్ కుమార్, రెడ్డి కరుణ, గొర్లి చంటి, వంగల దాలి నాయుడు, బంటు శిరీస్, రాజాన రాంబాబు, శిరిపురపు గౌరీ శంకర్, మానేపల్లి ప్రవీణ్, తమ్ముడు సాయి, గంగిరెడ్ల జగదీశ్, వంగలపూడి నాని తదితరులు మాట్లాడుతూ తమ జనసేనని పుట్టినరోజు సందర్భంగా వారం రోజులు వేడుకలు నిర్వహించనున్నామన్నారు. దీనిలో భాగంగా ఆగస్టు 28 ఆదివారం రక్తదాన శిబిరాన్ని స్థానిక ఆర్కే జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్నామన్నారు. ఆగస్టు 29వ తేదీన సోమవారం పేదలకు బట్టల పంపిణీ కార్యక్రమం, ఆగస్టు 30వ తేదీన మంగళవారం మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం చేపడతామన్నారు. ఆగస్టు 31వ తేదీన బుధవారం పార్టీ ఆఫీసులో వినాయక చవితి కార్యక్రమం, సెప్టెంబర్ ఒకటవ తేదీన పార్వతీపురం మెయిన్ రోడ్డు లో ఉన్న ప్రతి షాప్ కు మొక్కలు పంచే కార్యక్రమాన్ని చేపడతామన్నారు. సెప్టెంబర్ రెండవ తేదీన దేవాలయంలో పూజా కార్యక్రమంతో పాటు బైక్ ర్యాలీ, అన్నదాన కార్యక్రమం, కేక్ కటింగ్ కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు. వారం రోజులు చేపట్టే సేవా కార్యక్రమంలో ప్రతి జనసైనికుడు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రాజాం జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా మదర్ థెరిసా జయంతి

శతఘ్ని న్యూస్: రాజాం నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయం నందు నాయకులు యు.పి.రాజు ఆధ్వర్యంలో మదర్ థెరిసా జయంతి ఘనంగా నిర్వహించారు. మదర్ థెరిసా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు యు.పి.రాజు మాట్లాడుతూ మదర్ థెరిసా బడుగు బలహీన వర్గాలకు చేసిన సేవలు అభినందనీయమని గుర్తు చేస్తూ నేటి సమాజానికి యువతకి మదర్ థెరిసా చేసిన సేవలు ఎంతో స్ఫూర్తిదాయకమని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు సామంతుల రమేష్, నమ్మి దుర్గారావు, హరిబాబు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 27 ఆగస్టు 2022

ఏలూరు జనసేన ఆధ్వరంలో జనసేనాని జన్మదిన వేడుకలు

శతఘ్ని న్యూస్: ఏలూరు, సెప్టెంబర్ 2 వ తేదీన ఉ. 9:00 గంలకు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఏలూరు జనసేన పార్టీ అధ్వర్యంలో ఆశ్రం హాస్పిటల్ వారిచే ఉచిత మెగా వైద్య శిభిరం ఏర్పాటు చేయనున్నారని మీడియా ముఖంగా రెడ్డి అప్పల నాయుడు తెలియజేశారు.

ఈ వైద్య శిబిరంలో ఉచితముగా చేయు పరీక్షల వివరములు:

ఈ.సి.జి పరీక్షలు, షుగర్, బిపి పరీక్షలు, సాధారణ వైద్య పరీక్షలు, ఎముకలు (ఆర్థో), కంటి పరీక్షలు, చెవి, ముక్కు, గొంతు(ఈ.ఎన్.టి) పరీక్షలు, ఊపిరితిత్తుల పరీక్షలు (పల్మనాలజి), స్త్రీల గర్భ పరీక్షలు (గైనిక్) చేయించి ఉచితముగా మందులు పంపిణీ చేయనున్నామని అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్ చేస్తారని రెడ్డి అప్పల నాయుడు తెలియజేశారు. కావున ఏలూరు నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరని కోరారు.

రాష్ట్రంలో ఏ సమస్య వచ్చినా ముందుగా స్పందించే వ్యక్తి ఒక్క జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మాత్రమే తప్ప మరే ఇతర పార్టీల నాయకులు లేరని అలాగే ఆత్మహత్యలు చేసుకున్న రైతుల కుటుంబాలకు తన సొంత కష్టార్జితం నుండి 30 కోట్ల రూపాయలను వారి కుటుంబాలకు అందించి వాళ్ళ పిల్లల చదువుల బాధ్యతలు కూడా తన భుజాలపై వేసుకుని అలాగే రాష్ట్రంలో ప్రజలు ఏ విధమైన సమస్యలకు గురౌతున్నారో తెలుసుకునేందుకు జనవాణి కార్యక్రమం నిర్వహించి సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆ సమస్య పరిష్కరించే దిశగా పనిచేసే ఏకైక వ్యక్తి పవన్ కళ్యాణ్ అని రెడ్డి అప్పల నాయుడు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం మాతృమూర్తి మదర్ థెరిస్సా 111 వ జయంతి సందర్భంగా ఏలూరు జనసేన పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు నగిరెడ్డి కాశీ నరేష్, ఉపాధ్యక్షులు బొత్స మధు, ఫ్యాన్స్ ప్రెసిడెంట్ దోసపర్తి రాజు, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ జనసేన రవి, అధికార ప్రతినిధి అల్లు సాయి చరణ్, నాయకులు కందుకూరి ఈశ్వరరావు, తుమరాడ రమణ, మజ్జి హేమంత్, వెంకట రమణ, బుద్ధా నాగేశ్వరరావు, తేజ, శివ మరియు జనసైనికులు పాల్గొన్నారు.

ఉర్దూ టీచర్ ని వెంటనే నియమించాలని జనసేన డిమాండ్

శతఘ్ని న్యూస్:అనంతసాగరం జనసేన పార్టీ మండల అధ్యక్షులు షేక్ మహబూబ్ మస్తాన్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ--- టి.జె.ఎన్ జడ్పి హైస్కూల్ లో ఉర్దూ సబ్జెక్ట్ బోధించడానికి ఉర్దూ టీచర్ లేక విద్యార్థులు ఉర్దూ సబ్జెక్ట్ కు దూరం అవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన స్కూల్స్ విలీన ప్రక్రియలో భాగంగా అనంతసాగరంలోని ఉర్దూ మీడియం స్కూల్ లోని 3,4,5 తరగతులు హైస్కూల్ లో విలీనం చేశారు. అక్కడ ఉర్దూ టీచర్ లేక 3 నుండి 10వ తరగతి వరకు గల ఉర్దూ విద్యార్థులు ఉర్దూ సబ్జెట్ ను పూర్తిగా మరిచిపోయే పరిస్థితి ఏర్పడిందని. కావున మండల విద్యాధికారులు, స్కూల్ హెచ్.ఎం వెంటనే స్పందించి ఉర్దూ టీచర్ నియమించే ఏర్పాటు చేయాలి. లేకపోతే కనీసం డిప్యుటేషన్ మీద అయిన ఒక ఉర్దూ టీచర్ ను నియమించాలని జనసేన పార్టీ తరపున కోరుతున్నాము. లేనిపక్షంలో విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తాం అని తెలియజేస్తున్నామని తెలిపారు.

మద్యాన్ని ఎప్పుడు బ్యాన్ చేస్తారో చెప్పాలని దోమకొండ అశోక్ డిమాండ్

శతఘ్ని న్యూస్: విజయవాడ, మద్యాన్ని బ్యాన్ చేస్తానని చెప్పి, ఫ్లెక్సీలను బ్యాన్ చేసిన జగన్ రెడ్డి గారు ఆంధ్రప్రదేశ్లో మద్యాన్ని ఎప్పుడు బ్యాన్ చేస్తారో చెప్పాలని దోమకొండ అశోక్ డిమాండ్ చేశారు. వైఎస్సార్సీపి అధికారంలోకి వచ్చాక మద్యపాన నిషేదం చేస్తానని హామీ ఇచ్చిన జగన్ రెడ్డి మూడు సంవత్సరాలు గడుస్తున్నా మద్యపాన నిషేధం చేయకపోగా, వారి జేబులు నింపుకోవడానికి వారి బినామి పేర్లతో మద్యం కంపెనీలు పెట్టించి విషపూరితమైన మద్యాన్ని ప్రజలకు విక్రయిస్తూ వారి స్వలాభం కోసం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఆడబిడ్డల కన్నీళ్ళకు కారణమవుతున్నారు.

మద్యపాన నిషేధం చేయకపోతే ఆడబిడ్డలు మీకు బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని చెప్పి జనసేన నాయకులు దోమకొండ అశోక్ జగన్ రెడ్డి గారిని హెచ్చరించారు.

మర్రపు సురేష్ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వారోత్సవాలు

శతఘ్ని న్యూస్: విజయనగరం జిల్లా, గజపతినగరం నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు మర్రపు సురేష్ ఆధ్వర్యంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వారోత్సవాలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా మర్రపు సురేష్ మాట్లాడుతూ జనసేన పార్టీ నాయకులు, వీరమహిళలు, జనసైనికులు, మెగా అభిమానులు అందరూ వచ్చి జయప్రదం చేస్తారని కోరుకుంటున్నానని కార్యాలయంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వారోత్సవాల పోస్టర్ రిలీజ్ చేయడం జరిగింది. తేది:27/8/2022 నుండి 2/9/2022 వరకు, వారం రోజులపాటు, జన్మదిన వారోత్సవాలు ప్రతిరోజు ఒక కార్యక్రమం జరుగుతుందని తెలియజేశారు. మొదటి రోజు మొక్కలు నాటే కార్యక్రమం. రెండవ రోజు సర్వమత ప్రార్థనలు ప్రత్యేక పూజలు, మూడవరోజు వైద్య శిబిరం ఉచితంగా మందులు పంపిణీ మరియు టెస్టులు, నాలుగవ రోజు ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ, ఐదవ రోజు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పళ్ళు రొట్టి పంపిణీ, అరవ రోజు రక్తదాన శిబిరం, ఏడవ రోజు జన్మదిన వేడుకలు, కేక్ కటింగ్ మరియు ఊరేగింపుతో పుట్టినరోజు వేడుకలు, అనంతరం మధ్యాహ్నం భోజనం కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు రవికుమార్ మిడతాన, గజపతినగరం నాయకులు ఆదినారాయణ, పండు, శ్రీను హరీష్, మహేష్, సురేష్ పాల్గొన్నారు.

ఘనంగా కశింకోట జనసైనికుడు గణేష్ పుట్టినరోజు వేడుకలు

శతఘ్ని న్యూస్: అనకాపల్లి నియోజకవర్గం, కశింకోట మండలం ఉగ్గినపాలెం గ్రామ జనసైనికుడు, క్రియాశీలక సభ్యుడు మండలంలో పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా ఉండే కలగ గణేష్ జన్మదిన వేడుకలు మండల జనసైనికుల ఆధ్వర్యంలో స్వగ్రామం ఉగ్గినపాలెంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ మండలం నుండి ఇంతమంది అభిమానంతో విచ్చేసి, జన్మదిన శుభాకాంక్షలు అందించడం తనకెంతో ఆనందాన్నిచ్చిన విషయమని, ప్రతి జనసైనికుడు పార్టీని గ్రామస్థాయిలో బలపరిచి రానున్న ఎన్నికలలో జనసేన జెండా రెపరెపలాడేలా చూడాలని తద్వారా అనకాపల్లి ఇంచార్జ్ పరుచూరి భాస్కరరావుని 2024 అనకాపల్లి ఎమ్మెల్యేగా చూడాలని ఆశిస్తున్నానని, తనకి ఇంతచక్కని వసుదైక కుటుంబాన్ని ఇచ్చిన జనసేనాని పవన్ కళ్యాణ్ కి జన్మజన్మలా ఋణపడి ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొంతిన ఈశ్వరరావు, కర్రి గోవింద్(పిఆర్ పి గోవింద్), కలగా శ్రీనివాసరావు, కాయల బాబురావు, కలిగెట్ల వీర, గూడెపు మణికంఠ, అఖిల్ శ్రీను, కర్రి లోవరాజు, తోరం గణేష్, కర్రి సత్తిబాబు, మండపాక రామ త్రినాధ్, జోగాడ సతీష్, గుర్రాల సత్యారావు, కడిమి శ్రీను, గెంజి హేమంత్, పడాల యస్వంత్, కరణం శివ కుమార్, కడిమి నాగ చిరంజీవి, మజ్జి బాబ్జి తదితరులు, జనసేన ఎంపీటీసీ అభ్యర్థి కలగా నాగ భూషన్ మరియు గ్రామ జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

SRI TV

శనివారం, 27 ఆగస్టు 2022



రాజకీయాల్లో క్రౌడ్ ఫండింగ్ రాజ్యమేలాలి!

★జనభాగస్వామ్యం పెరిగితేనే జవసత్వాలు
★అదే రాజకీయ అవినీతికి విరుగుడు
★ప్రక్షాళనకూ ఇదే నాంది

శతఘ్ని న్యూస్: వ్యక్తికి వ్యక్తికి మధ్య జరిగే లావాదేవీలు ఎప్పుడూ ఒకరి ప్రయోజనం కోసం మరొకరు అన్నట్లు ఉంటాయి. ఒక సిద్ధాంతం కోసం భావజాలాన్ని నమ్మి ఒక సమూహం మొత్తం ముందుకు వెళ్తే అది పెను మార్పునకు నాంది పలుకుతుంది.

రాజకీయాల్లో ఇలాంటి గొప్ప లక్ష్యం సాధించడం కోసం ముందుకు వెళ్లే క్రమంలో క్రౌడ్ ఫండింగ్ అనేది అందరినీ కలిపి ఉంచే ఒక ఆర్థిక మంత్రం.

క్రౌడ్ ఫండింగ్ ద్వారా పార్టీలో బలమైన భావజాలాన్ని, బాధ్యతనూ ప్రతి ఒక్కరూ పంచుకునే అవకాశం ఉంటుంది. పార్టీకి ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలుస్తూ, జవసత్వాలను అందిస్తూ, సుదీర్ఘ ప్రయాణంలో తోడున్నామని చాటి చెప్పే ప్రక్రియ క్రౌడ్ ఫండింగ్. ఏ రాజకీయ పార్టీ అయినా విరాళాలు సేకరించడం చాలా సాధారణం. అయితే జనం నుంచి విరాళాలను సేకరించి పార్టీ కోసం వినియోగించడం అరుదు. కొన్ని సంపన్న దేశాల్లో ఈ విధానం ప్రాచుర్యంలో ఉన్నప్పటికీ భారతదేశంలో మాత్రం రాజకీయ పార్టీ కార్యకలాపాల కోసం ప్రజలు డబ్బులు వెచ్చించడం చాలా అరుదు అని చెప్పొచ్చు. 35 నుంచి 45% మేర పేదరికం ఉండే భారతదేశంలో రాజకీయ పార్టీల కోసం కష్టార్జితాన్ని ఇవ్వడం అంతగా కనిపించదు. వివిధ రంగాల్లో క్రౌడ్ ఫండింగ్ అనేది భాగస్వామ్య ప్రక్రియ. మన దేశంలో సేవా కార్యక్రమాల్లో ఎక్కువగా క్రౌడ్ ఫండింగ్ ప్రక్రియ కనిపిస్తుంది. రాజకీయాల్లో మాత్రం ఈ ట్రెండ్ దేశంలో కొత్తే. ఆమ్ ఆద్మీ పార్టీ ఢిల్లీలో చేపట్టిన క్రౌడ్ ఫండింగ్ కు విపరీతమైన జనాదరణ లభించడం, తర్వాత ఆమ్ ఆద్మీ పార్టీ ఢిల్లీలో అఖండ మెజారిటీ సాధించి గద్దెనెక్కడం చరిత్రలో నిలిచిపోయింది.

★ రాజకీయ పార్టీలో క్రౌడ్ ఫండింగ్ అంటే కేవలం కార్యకర్తలు, పార్టీకి సంబంధించిన వ్యక్తుల నుంచి విరాళాలను తీసుకోవడం కాదు. కార్పొరేట్ కంపెనీలు, సంస్థలు, పారిశ్రామికవేత్తలు, సామాజిక వర్గ పెద్దల నుంచి భారీ ఎత్తున విరాళాలు సేకరించడం అసలే కాదు. ఒక పార్టీ నమ్మిన సిద్ధాంతాన్ని తమ ఉమ్మడి సిద్ధాంతంగా సాధారణ ప్రజలు భావించి, ఆ పార్టీ మనుగడ కోసం వారు కూడా భాగస్వాములు కావడమే క్రౌడ్ ఫండింగ్. ఆ సిద్ధాంతాన్ని కచ్చితంగా భవిష్యత్తులో ఆచరణలోకి తీసుకు వస్తుందని బలంగా నమ్మి, పార్టీ నిర్వహణ నిమిత్తం తమ వంతుగా ఆర్థిక సహాయం చేయడమే దీనిలో కీలకమైన ప్రక్రియ.

★ 1960 దశకంలో భారతదేశంలో కొన్ని రాజకీయ పార్టీలు ముఖ్యంగా శ్రీ రాజగోపాలాచారి స్థాపించిన స్వతంత్ర పార్టీ, శ్రీ బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రాతినిధ్యం వహించిన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా వంటి పార్టీలు క్రౌడ్ ఫండింగ్ పై దృష్టి పెట్టాయి. అయితే అప్పట్లో అవి అనుకున్నంత మేర విజయం సాధించలేకపోయాయి.

★ మళ్ళీ 80వ దశకం చివర్లో ఇలాంటి ప్రయత్నం భారతదేశ రాజకీయాల్లో జరిగినా ప్రజలు మాత్రం క్రౌడ్ ఫండింగ్ విషయంలో అంతగా ముందుకు రాలేదు.

★ క్రౌడ్ ఫండింగ్ వల్ల రాజకీయ పార్టీ నిర్వహణ భారం తగ్గుతుంది. కచ్చితంగా సుదీర్ఘ ప్రయాణం కోసం వచ్చిన పార్టీకి ఇది ఎంతగానో ఉపయోగకరం. ఒక సమూహం తాలూకా వ్యక్తిగత సొమ్ము పోగు చేయడం సులువైన పని. దీంతో పాటు ఒక్కరి పైనే పడే ప్రత్యేకమైన ఆర్థిక భారం కూడా తగ్గుతుంది. ఇది పార్టీలో క్రమశిక్షణకు కూడా ఉపయోగపడుతుంది.

★ ఒక రాజకీయ పార్టీకి వచ్చే క్రౌడ్ ఫండింగ్ వల్ల ఆ పార్టీ బలం, భావజాలం ఎంతగా ప్రజల్లో ఉన్నాయో అర్థం అవుతుంది. ఖర్చు చేసే ప్రతి రూపాయికి పారదర్శకమైన లెక్కలు చూపించడం వల్ల మరింత బలం చేకూరుతుంది.

★ మనకోసం పనిచేసే నాయకుడికి క్రౌడ్ ఫండింగ్ ఆర్థికంగా ఎంతో ఉపయోగపడుతుంది. అధికారంలోకి వచ్చినప్పుడు సిద్ధాంతాన్ని బలంగా ఆచరణలో పెట్టడానికి కూడా క్రౌడ్ ఫండింగ్ అనేది చాలా అవసరం. అలా కాకుంటే గతంలో పెట్టిన ఖర్చులను భర్తీ చేసుకునే ప్రక్రియలోనే నాయకులు ఉండిపోతారు.

★ జన విరాళాలు కచ్చితంగా అందర్నీ ఐక్యమత్యంగా ఉంచేవి. ఎవరి పరిధిలో వారు పార్టీ నిర్వహణ కోసం ఇచ్చే విరాళాలు ఒక రకమైన భావోద్వేగం తో ముడిపడి ఉంటాయి. కొత్త వ్యక్తులు సైతం పార్టీకి అసోసియేట్ అయ్యే అవకాశం ఉంటుంది.

★ కనీసం 10 రూపాయలు దగ్గర నుంచి విరాళాలు ఇచ్చే వెసులుబాటు కల్పించడం ద్వారా పేదలు, దిగువ మధ్యతరగతి వారు సైతం పార్టీకి ఆనందంతో తమకు తోచిన సహాయం చేస్తారు. దీని వల్ల పార్టీ మరింత ప్రజా బాహుళ్యంలోకి వెళ్తుంది.

★ అమెరికా వంటి అగ్రరాజ్యంలో ఉండే రిపబ్లికన్, డెమోక్రాట్లు సైతం క్రౌడ్ ఫండింగ్ తో రాజకీయాలు చేస్తుంటారు. ఎన్నికల ప్రచార వేళ వివిధ కార్యక్రమాల నిర్వహణకు ఆన్లైన్ వేదికగా క్రౌడ్ ఫండింగ్ నిధులు సేకరించడం అమెరికాలో చాలా సాధారణ విషయం. ఆయా పార్టీలకు పెద్ద ఎత్తున క్రౌడ్ ఫండింగ్ నిధులు వస్తుంటాయి. వీటిని ఎన్నికల ఖర్చు కింద ఆయా పార్టీల అభ్యర్థులు స్వీకరించి జాగ్రత్తగా ఖర్చు పెడతారు. అలాగే వివిధ రకాల సభల నిర్వహణకు, భోజనాల ఏర్పాట్లకు, ఇతర ఏర్పాట్లకు సంబంధించి కూడా క్రౌడ్ ఫండింగ్ అనేది అమెరికాలోని రాజకీయ పార్టీల్లో తరచూ జరుగుతుంది. దీనికి భారీగా అమెరికన్ ప్రజలు స్పందిస్తారు. (2016లో అమెరికాలో జరిగిన ఎన్నికల్లో ఆయా పార్టీలు దాదాపు 6.5 బిలియన్ డాలర్లు క్రౌడ్ ఫండింగ్ ద్వారా సేకరించినట్లు అంతర్జాతీయ పత్రికలు చెబుతున్నాయి)

★ గ్రేట్ బ్రిటన్ లోనూ ఇదే తరహా ఫండింగ్ కలెక్ట్ చేసే సంప్రదాయం ఉంది. కంజర్వేటీస్, లేబర్ పార్టీల మద్దతు దారులు, ప్రజలు కూడా స్వచ్ఛందంగా క్రౌడ్ ఫండింగ్ ద్వారా విరాళాలు ఇస్తుంటారు. వీటిని ఆయా పార్టీలు ఎన్నికల్లో ఖర్చు పెట్టుకుంటాయి. ఇది ఆయా పార్టీల్లోని కార్యకర్తలను ఉత్సాహపరిచేందుకు ఎంతగానో దోహదం చేస్తుంది.

★ క్రౌడ్ ఫండింగ్ విధానం వల్ల పార్టీని పూర్తిస్థాయిలో భుజాన వేసుకొని ముందుకు నడిపిస్తున్న వారికి ఆర్థిక భారం నుంచి కాస్త ఉపశమనం లభిస్తుంది. అప్పుడు కచ్చితంగా పూర్తి స్థాయిలో పార్టీ మీద అధినేతకు ఫోకస్ ఉంటుంది. దేశంలోని ప్రాంతీయ పార్టీలకు ఇది ఎంతో ఉపయోగం. పార్టీ కార్యకలాపాల మీద పూర్తి స్థాయిలో అధ్యక్షులు దృష్టి నిలిపేందుకు ఇది పనికొస్తుంది.

★ ఇప్పటి వరకు దేశంలో మెడికల్ క్రౌడ్ ఫండింగ్ విధానం బాగా ప్రాచుర్యం పొందింది. దేశ, విదేశాల నుంచి విరాళాల సమీకరణకు మిలాప్, కెట్టో, ఇంపాక్ట్ గురు వంటి సంస్థలు దేశంలో సేవలందిస్తున్నాయి. వీరి వార్షిక టర్నోవర్ ఏడాదికి రూ. 25 వేల కోట్ల పైబడి ఉంది.

★ కొవిడ్ వేళ కొన్ని సంస్థలు.. ఆక్సిజన్ సిలిండర్లు ఇచ్చేందుకు, కొవిడ్ కేర్ కేంద్రాల ఏర్పాటుకు, పీపీఈ కిట్లు అందించేందుకు, కొవిడ్ బాధిత కుటుంబాలకు సాయం చేసేందుకు ఇలా విభిన్న అవసరాలకు కూడా క్రౌడ్ ఫండింగ్ ద్వారా నిధులు సమీకరించాయి. కొవిడ్ సమయంలో వచ్చిన క్రౌడ్ ఫండింగ్ విలువ రూ.60 వేల కోట్లుగా అంచనా.

★ ప్రస్తుత పరిస్థితుల్లో రాజకీయ పార్టీ నిర్వహణ భారంగా మారింది. ఏదైనా కార్యక్రమం జరిగే సమయంలో వేదిక ఏర్పాటు దగ్గర నుంచి కార్యక్రమం పూర్తయ్యే వరకు ఆర్థిక భారం అనుకున్న దానికంటే రెండు, మూడు రెట్లు పెరుగుతోంది. దీని వల్ల ఒక కార్యక్రమం తర్వాత మరో కార్యక్రమం కోసం ఆర్థిక వనరులు సమీకరించుకునే వరకు వేచి ఉండాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి.

★ రాజకీయ పార్టీలకు క్రౌడ్ ఫండింగ్ ద్వారా విరాళం ఇస్తే దానికి సంబంధించి ఆదాయపన్ను మినహాయింపు ఉంటుంది. అంటే ఇచ్చే విరాళాలకు సంబంధించి రిటర్న్స్ లో దీనిని చూపించుకోవచ్చు. ఇది మధ్య తరగతి వారికి ఎంతో ప్రయోజనం.

★ ప్రతి రాజకీయ పార్టీకి వివిధ రూపాలలో విరాళాలు వస్తూ ఉంటాయి. కార్పొరేట్ వర్గాలు, సామాజిక వర్గాలు, పారిశ్రామికవేత్తలు, వివిధ రకాల సంస్థల నుంచి ప్రతి పార్టీకి ఏటా కోట్ల రూపాయల విరాళాలు అందుతాయి. అయితే ఆయా వ్యక్తులు, సంస్థలు విరాళం ఇచ్చిన పార్టీ నుంచి ప్రయోజనం ఆశించడం సహజం. ఇది రాజకీయ అవినీతికి కారణం అవుతోంది. (భారతదేశంలో కార్పొరేట్ రాజకీయ అవినీతి కారణంగా జాతీయ వనరులు ధ్వంసం అవుతున్నట్లు ఇటీవల ఓ సర్వేలో తేలింది)

★ కొన్ని పార్టీలకు అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కసారిగా రహస్య విరాళాలు పెరుగుతాయి. పేరు చెప్పడానికి ఇష్టపడని వ్యక్తుల నుంచి విరాళాల సేకరణ అధికమవుతుంది. అధికార పార్టీ బ్యాలెన్స్ షీట్లు ఎక్కువ మొత్తంలో ఇవి చూపుతుంటాయి. ఎన్నికల సంఘం వద్ద నమోదైన వివరాల్లో చాలావరకు పారదర్శకత లోపిస్తుంది. దీనికి అడ్డుకట్ట పడాలంటే ప్రతి రూపాయి మీద జవాబుదారితనం, పారదర్శకత అవసరం. (ఇటీవల భారత ఎన్నికల సంఘం వెల్లడించిన వివరాల ప్రకారం గుర్తు తెలియని విరాళాలు ఎక్కువగా వచ్చిన పార్టీల్లో దేశంలోనే రెండో స్థానం ఆంధ్రప్రదేశ్ లో ఫ్యాన్ వేగంతో అధికారం దక్కించుకున్న పార్టీదే కావడం గమనార్హం)

★ పారిశ్రామికవేత్తలు లేదా కార్పొరేట్ కంపెనీలు ఒక పార్టీకి విరాళం ఇచ్చినప్పుడు వారికి అవసరమైన పనులను అధికారంలోకి వచ్చాక తమదైన రీతిలో చేయించుకోవడం వల్ల విలువైన సహజ సంపద, ప్రజా సంపద పక్కదారి పట్టడానికి ఆస్కారం ఉంటుంది. దీనిని నిలువరించాలి అంటే కచ్చితంగా ప్రజల భాగస్వామ్యం అవసరం.

★ కొన్ని యూరోపియన్ దేశాల్లో ఎన్నికల ఖర్చులకు ఆయా దేశాల బడ్జెట్ నుంచి ప్రత్యేకంగా నిధులను కేటాయిస్తారు. ఆ నిధులను మాత్రమే వారు ఎన్నికల ఖర్చుల కింద చూపించాల్సి ఉంటుంది. దీనివల్ల ఆయా పార్టీలకు రాజకీయంగా పెద్దగా ఆర్థిక ఇబ్బందులు ఉండవు.

★ భారతదేశ రాజకీయాల విషయానికి వస్తే రాజకీయ పార్టీల నిర్వహణ పూర్తిగా ఆయా పార్టీల విరాళాల మీదనో, కొన్ని సంస్థలు, వ్యక్తుల ప్రాపకం మీదనో ఆధారపడక తప్పని పరిస్థితి నెలకొంది. ఒక పార్టీ అధికారంలోకి వచ్చే అవకాశం ఉంటే, దాని ద్వారా భవిష్యత్తులో లబ్ధి పొందాలి అని భావించి విరాళాలు ఇచ్చే వారితోనే భారతదేశపు రాజకీయాలు నడుస్తున్నాయి. ఈ పద్ధతిలో మార్పునకు క్రౌడ్ ఫండింగ్ ను ఒక నివారణ మార్గంగా చూడొచ్చు.

వైసీపీ అంతం ఆంధ్ర ప్రజల పంతం

శతఘ్ని న్యూస్: అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు, జి.మాడుగుల మండలం నుర్మాతి కొత్తూరు గ్రామంలో గురువారం గ్రామ పెద్దలు, మహిళలు, యువత పెద్దఎత్తున జనసేనపార్టీలో చేరారు. వారందరికీ అరకు పాడేరు జనసేనపార్టీ ఇన్చార్జ్ డా.వంపూరు గంగులయ్య జనసేనపార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ... ఇంతవరకూ మా గ్రామాన్ని ఏ రాజకీయ పార్టీ నాయకులు సందర్శించిన దాఖలాలు లేవు? మా సమస్య గోడు వినే నాధులు లేరు! రారు ! మొట్ట మొదటిసారిగా జనసేనపార్టీ నుంచి పాడేరు అరకుపార్లమెంట్ ఇన్చార్జ్ డా.వంపూరు గంగులయ్య మా సమస్యలు వినడానికి మా గ్రామానికి విచ్చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. ఇక రాష్ట్ర రాజకీయాలు పరిశీలిస్తే అధికారం చేపడితే మా కుటుంబం మాత్రమే బాగుండాలి, మేము మాత్రమే అధికారం చేపట్టాలనుకునే పార్టీల వ్యవహారశైలితో రాష్ట్ర ప్రజలు విసిగిపోయారు, అందుకు మా గ్రామం కూడా మినహాయింపు కాదు. ప్రస్తుత ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, రైతు, శ్రామిక, నిరుద్యోగం ఇలా అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తూనే ఉంది. మేము నిస్వార్థంగా రాజకీయాలు నడపగల వ్యక్తి కేవలం పవన్ కళ్యాణ్ మాత్రమేనని బలంగా నమ్ముతున్నాం. రానున్న ఎన్నికల్లో జనసేనపార్టీకే పట్టం కడతాం అందుకు బలంగా పనిచేస్తామని తెలిపారు. డా.వంపూరు గంగులయ్య మాట్లాడుతూ మార్పుకోసం ఇలా ఒక గ్రామం మొత్తం ప్రజానీకం సిద్ధమవ్వడం భవిష్యత్తులో రాబోయే రాజకీయ ప్రక్షాళనకు మార్పుగా భావించాల్సి ఉంటుందని మీకు తెలుసు. విపరీత పోకడలకు పోతున్న వైసీపీ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కంటే ప్రజా హింసకె ఎక్కువ మొగ్గు చూపుతుందని నిస్వార్థపు రాజకీయాలు చేసే పవన్ కళ్యాణ్ పై వ్యక్తిగత విమర్శలు చేస్తూ విలువైన ప్రజా సమయం వృధా చేస్తున్నారని, ఉద్యోగాలు అన్నారు నేటికి ఆ మాట కంటి తుడుపు చర్యగానే మిగిలిందని, రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు సమీకరణాలు వేగంగా మారిపోతున్నాయని ప్రజల ఆలోచన తీరు నిజాయితీ వైపు పయనిస్తోందని ఈ మధ్య ప్రజలలో ఒక స్లోగన్ బాగా నానుతోంది అది ఏమిటంటే "వైసీపీ అంతం ఆంధ్ర ప్రజల పంతం" అంటు ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మంచినీటి సమస్య, అంగన్ వాడి భవనం లేదని, డ్రైనేజీ సమస్య ఉందని తెలిపారు. జి.మాడుగుల మండల అధ్యక్షులు, మసాడి భీమన్న మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు అభివృద్ధి ఫలాలు అందాలనేది పవన్ కళ్యాణ్ ఆలోచన అని రాజకీయాల్లో వారికంటూ ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు. యూత్ అధ్యక్షులు మస్తాన్ మాట్లాడుతూ ఒక ఉద్యమ నేపధ్యం ఉన్న నేత మన ఇన్చార్జ్ గంగులయ్య ఒక విప్లవాత్మక రాజకీయం ఆరంభించిన మహానేత పవన్ కళ్యాణ్ కలిసి మనమందరు ప్రయాణిస్తే గెలుపు మనదే మార్పు కొరకు తొలి అడుగు మనదే అంటూ తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు తెరవడా వెంకట రమణ, జి మాడుగుల నాయకులు తల్లే త్రిమూర్తులు, తల్లే కృష్ణ మూర్తి, పెద్దలు పండన్న, సోమన్న, కిముడు నాగేశ్వరరావు, గ్రామస్తులు మహిళలు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

SRI TV

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 27 ఆగస్టు 2022



జనసేనతో నా ప్రయాణం...

"జనసేనతో నా ప్రయాణం" ప్రధాన ధ్యేయం ఏమిటంటే ఎంతో కాలంగా శ్రమిస్తున్న జనసైనికులు, వీరమహిళలు, నాయకులు, టెక్నికల్ టీం, ఎన్నారై టీమ్స్, జనసేనతో వారి వారి ప్రయాణాలు, జనసేనుడితో అనుబంధం, సమాజం పట్ల వారి ఆలోచనలు, జనసేనని నిలబెట్టేందుకు వారి కృషి, జనసేనకి వారి తోడ్పాటు వారి మాటల్లో వివరించే చక్కని వేదిక...! మా ఈ శతఘ్నిన్యూస్ జనసేనతో నా ప్రయాణం...!

గుంటూరు జిల్లాలో పుట్టి, బిటెక్ పూర్తిచేసుకుని ట్రాన్స్పోర్ట్ వ్యాపారం చేస్తూ... జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు ఆశయాలు నచ్చి, జనసేన పార్టీ స్థాపించిన రోజు నుండి పార్టీ కోసం నిరంతరం పనిచేస్తూ... పార్టీ సిద్ధాంతాలను, ఆశయాలను ప్రజలలోకి తీసుకెళ్తూ క్రియాశీలక సభ్యత్వ వాలంటీరుగా 188 సభ్యత్వాలు చేసినటువంటి **"సోమిశెట్టి నవీన్"** గారితో ఈనాటి మన **"జనసేనతో నా ప్రయాణం"**. జనసేనతో నా ప్రయాణం అనే శీర్షిక ద్వారా జనసేనతో ఆయన ప్రయాణం ఎప్పుడు మొదలయింది, ఎలా మొదలయింది అనే విషయాలు ఆయన మాటల్లోనే తెలుసుకుందాం..

శతఘ్నిన్యూస్: నమస్కారం సోమిశెట్టి నవీన్ గారు..! పాఠకులకు మీ గురించి, మీ కుటుంబ నేపద్యం గురించి చెప్పండి?
నవీన్: నాపేరు సోమిశెట్టి నవీన్, మాది గుంటూరు జిల్లా గుంటూరు తూర్పు నియోజకవర్గం, నేను బిటెక్ పూర్తి చేశాను. మా అమ్మగారు అనూరాధ, నాన్నగారు ఏడుకొండలు. మా నాన్నగారు స్వయం శక్తితో ట్రాన్సపోర్ట్ వ్యాపారంలో ఉన్నతస్థాయికి ఎదిగారు, నేను ఇప్పుడు అదే వ్యాపారం కొనసాగిస్తున్నాను.

శతఘ్నిన్యూస్:అసలు మీరు రాజకీయాలలోకి రావడానికి గల కారణాలు..? రాజకీయాలలో మీకు స్ఫూర్తి ఎవరు?
నవీన్: నేను విద్యార్థి దశ నుంచి రాజకీయాల మీద ఆసక్తితో ఉండే వాడిని. నాడు బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండాలని, సామజిక న్యాయం పేరు ప్రజా పార్టీగా వచ్చిన ప్రజారాజ్యంతో నా రాజకీయం మొదలైంది. ఆ తరువాత కాలంలో గొప్ప సిద్ధంతాలతో వచ్చిన జనసేనాని పవన్ కళ్యాణ్ గారితో పార్టీ పెట్టిన మొదటి నుంచి నా రాజకీయం కొనసాగిస్తున్నాను. నాకు రాజకీయాల్లో స్ఫూర్తి బడుగు బలహీన వర్గాల ఆశ్యాజ్యోతి జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారు.

శతఘ్నిన్యూస్: జనసేనతో మీ ప్రయాణం ఎలా ప్రారంభమయ్యింది?
నవీన్: మొదట ప్రజారాజ్యం పార్టీ తరువాత అదే భావజాలంతో సమాజంలో ఉన్న అసమానతలు తొలిగించాలనేది, ప్రతి ఒక్కరికి సమన్యాయం జరగాలి, అధికారానికి దూరంగా ఉన్న ఇతర సామాజిక వర్గాలకు న్యాయం జరగాలి అనే ఆలోచనా విధానంతో భావజాలంతో బడుగు బలహీన వర్గాల తరుపున అందరికీ సమన్యాయం, కూలాలను కలిపే ఆలోచనా విధానం, మతాల ప్రస్తావన లేని రాజకీయం అనే ఆలోచనలతో పార్టీ పెట్టిన పవన్ కళ్యాణ్ గారి భావజాలానికి ఆకర్షితుడినై జనసేన పార్టీతో నా ప్రయాణం ప్రారంభించాను.

శతఘ్నిన్యూస్: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వంలో మీకు నచ్చిన అంశాలేమిటి?
నవీన్: ఎదైనా ముక్కుసూటిగా మాట్లాడేతత్వం, వాడికో చట్టం వీడికో చట్టం కాకుండా పవన్ కళ్యాణ్ తప్పు చేసిన కఠినంగా శిక్షించే చట్టం తీసుకురావాలనే మనస్తత్వం, ఆయన ఆలోచనా విధానం, జనసేనాని పవన్ కళ్యాణ్ గారిలో ఎవరైతే భాధితులు ఉంటారో వారి తరుపున ఆయన బలంగా పోరాడే గుణం, ఓటమి పాలైనా వెనుదిరగకుండా ప్రజలకోసం నిలబడిన విధానం, అవినీతి, అసమానతలు లేని సమాజం చూడలనే తపన ఉన్న నాయకుడు పవన్ కళ్యాణ్ గారు. ప్రధానంగా అన్ని రాజకీయ పార్టీలలాగా కాకుండా విలువలతో కూడిన రాజకీయం చేస్తారు ఆయన అది నాకు చాలా నచ్చే అంశం.

శతఘ్నిన్యూస్: మిమ్మల్ని ఎన్నో ఒత్తిళ్లు, ప్రలోభాలు గురి చేసినా మీరు బలంగా నిలబడ్డారని విన్నాం దాని గురించి మీరు ఏమంటారు?
నవీన్: నేను ప్రధానంగా గుంటూరు పట్టణంలో జనసేన పార్టీ కోసం పని చేస్తున్న సమయంలో ఇరు పార్టీల నుండి ప్రలోభాలు, ఒత్తిళ్లు చాలా వచ్చాయి. కానీ ఎప్పుడు ఎక్కడా కూడా వెనకడుగు వేయకుండా ప్రజా సంక్షేమం కోసం పార్టీ పెట్టిన పవన్ కళ్యాణ్ గారి కోసమే పని చేసాను, చేస్తాను. ఆర్థికంగా కొంత మేరకు నష్టం జరిగినా పవన్ కళ్యాణ్ గారి కోసం కష్టపడుతున్నా అనే సంతోషం, తృప్తి ముందు అది బాధగా లేదు.

శతఘ్నిన్యూస్: మీ నియోజకవర్గంలో జనసేనకు ప్రజలలో స్పందన ఎలా ఉంది?
నవీన్: గత ఎన్నికల్లో అభ్యర్థి కేవలం నెల రోజులు ముందు వచ్చినా పార్టీకి 21500 ఓట్లు వచ్చాయి. నియోజకవర్గంలో జనసేనకు అన్ని వర్గాల నుండి మంచి స్పందన వస్తుంది. ముఖ్యంగా యువత మరియు ఆడవారిలో బలమైన మార్పు కనపడుతుంది. ప్రధానంగా రాబోయే అభ్యర్థి మీద కూడా కొంత వరకు ఆధారపడి ఉంటుంది. నియోజకవర్గంలో జనసేన బలంగా ఉంది.

కొనసాగింపు తదుపరి పేజీలో...

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 27 ఆగస్టు 2022



శతఘ్ని న్యూస్: పార్టీని ప్రజలలోకి బలంగా తీసుకెళ్ళేందుకు.. జనసేన తరపున మీరు చేస్తున్న సేవాకార్యక్రమాలను తెలియచేయగలరు?

నవీన్: పేదలకు ఆర్థిక సహాయం మరియు నిత్యం ప్రజల్లో ఉంటూ వారికి అన్ని విధాలుగా అండంగా ఉంటూ పేద విద్యార్థులకు స్కాలర్ షిప్ అందజేత. వైసీపీ పార్టీ విఫలమైన కార్యక్రమాలను ప్రజలకు తెలియజేస్తూ జనసేన పార్టీ మ్యానిఫెస్టోను ప్రజల్లోకి బలంగా తీసుకువేళ్తున్నాను. పార్టీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమం విజయవంతం చేస్తూ ప్రజల్లోకి బలంగా పార్టీని తీసుకువెళ్తున్నాను.

శతఘ్ని న్యూస్: జనసేన తరపున చేసే కార్యక్రమాలకు మీ నియోజకవర్గ ఇంచార్జ్ లేదా మీ నియోజకవర్గ నాయకులు ఏ విధమైన సహాయ సహకారాలు అందిస్తారు?

నవీన్: గుంటూరు పట్టణంలో జనసేన పార్టీ తరుపున ఎక్కడ ఏ కార్యక్రమం చేసిన జనసేన పార్టీ నాయకులు బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ గారు, కళ్యాణం శివశ్రీనివాస్ గారు, గాదె వెంకటేశ్వరరావు గారు, పట్టణ అధ్యక్షులు నేరెళ్ల సురేష్ గారు ఆటు ఆర్థికంగాను మరియు నైతికంగా ప్రతి కార్యక్రమానికి సహాయం, సూచనలు ఇస్తారు. వారి ప్రోత్సాహంతో మరింత బలంగా పనిచేయగలుగుతున్నాం.

శతఘ్ని న్యూస్: మీరు పార్టీలో ఎదైనా పదవులు ఆశించి పనిచేస్తున్నారా..?

నవీన్: జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి నేను జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో కార్యక్రమాలలో పాల్గొన్నాను. మరియు ఆర్థికంగా ఖర్చుతో కూడిన కార్యక్రమాలు నా సొంత ఖర్చులతో చేసాను. నాకు ఏ పదవి మీద ఆసక్తి లేదు. కేవలం జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారు ముఖ్యమంత్రి అయితే ఈ రాష్ట్రానికి మంచి జరిగుతుంది అదే నా ఆశయం. నా లక్ష్యం కూడా అదే.

శతఘ్ని న్యూస్: జనసేనాని తలపెట్టినటువంటి కౌలు రైతు భరోసా యాత్ర గురించి మీ అభిప్రాయం చెప్పండి?

నవీన్: దాదాపు 3000 మంది కౌలు రైతులకు 30 కోట్ల రూపాయాలు అందజేస్తున్నారు. ఇతర పార్టీలా ఓటుకు నోటు కాకుండా ఆపదలో ఉన్న కౌలు రైతులకు భరోసా యాత్ర ఒక గొప్ప కార్యక్రమం. సమాజంలో ప్రతి మనిషి తినే ఆహారం పండించే రైతు గోడును ఎవరూ పట్టించుకోవడం లేదు. వారిని ఎవరూ ఆదుకోవడం లేదు. కేవలం మాటల్లోనే రైతే రాజు అని అంటారు. కానీ పంట నష్టంతో అప్పుల బాధ భరించలేక ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతుల కుటుంబాలకు ఎవరూ అండగా లేరు. కానీ జనసేనాని నేనున్నా అని ఆర్థికంగా 1లక్ష రూపాయలు చేయూతనిచ్చి వారి పిల్లల భవిష్యత్ కి అండగా ఉంటా అని తెలిజేయడం నిజంగా ఒక కుంటుంబానికి పెద్ద కొడుకు పాత్ర పోషించడమే ఈ కార్యక్రమం.

శతఘ్ని న్యూస్: దేశంలోనే ఏ పార్టీ కూడా చేయనటువంటి క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమంపై మీ అభిప్రాయం?

నవీన్: నేను గుంటూరు తూర్పు నుండి దాదాపు 188 మందికి క్రీయాశీలక సభ్యత్వం చేయించాను. కార్యకర్తలను కేవలం జెండా మోసే వారిలా, ఓట్ల కోసం ఉపయోగించుకునే ఈరోజుల్లో కార్యకర్తలను సొంత కుటుంబంలా చూసుకునే నాయకులు పవన్ కళ్యాణ్ గారు. కార్యకర్తల శ్రేయస్సు కొరకు వారికి ప్రమాదవశాత్తు ఎదైనా జరిగితే వారి కుటుంబాలకు ఆర్థికంగా అండగా ఉండేందుకు 5లక్షల రూపాయల భీమా పధకం ప్రవేశ పెట్టిన గొప్ప నాయకులు పవన్ కళ్యాణ్ గారు ఇది చాల మహోన్నతమైన కార్యక్రమం.

శతఘ్ని న్యూస్: జనవాణి కార్యక్రమం ద్వారా ప్రజలకు ఎంతవరకు మేలు జరుగుతుందని అభిప్రాయపడుతున్నారు?

నవీన్: ముఖ్యమంత్రి అయిన తరువాత జనంలోకి రాని జగన్మోహన్ రెడ్డి గారి పాలనలో ప్రజలు పడే బాధలను పట్టించుకోకుండా ఉంటే ప్రభుత్వం చేయవలసిన పని పవన్ కళ్యాణ్ గారు చేస్తున్నారు. వారి సమస్యలపై స్పందిస్తున్నారు. ఆయా ప్రభుత్వ అధికారులకు ఈ సమస్యలను జనసేన పార్టీ నుంచి చేరవేసి పరిష్కార దిశగా అడుగులు వేస్తున్నారు. ఇది ప్రజలలో మంచి భరోసా ఇస్తుంది.

శతఘ్ని న్యూస్: అక్టోబర్ నుండి పవన్ కళ్యాణ్ యాత్ర ప్రారంభం కాబోతుంది దాని ప్రభావం ఎలా ఉండబోతోందని మీ అభిప్రాయం?

నవీన్: పవన్ కళ్యాణ్ గారి యాత్ర చాలా ప్రభావం చూపించబోతుంది. ప్రతి జిల్లాలోను పెద్ద పెద్ద రాజకీయ నాయకులు కూడా ఈ యాత్రలో జాయిన్ అవ్వబోతున్నారు. ప్రతి నియోజకవర్గంలో వైసీపీ పార్టీ చేస్తున్న ప్రజా వ్యతిరేక పనులపై ప్రజల్లో అవగాహన పెంచుతూ ప్రజా సమస్యలపై పోరాడి వాటి పరిష్కార దిశగా అడుగులు వేయబోతున్నారు. జనసేన పార్టీ పూర్తి స్థాయిలో బలం పుంజుకోబోతుంది.

శతఘ్ని న్యూస్: జనసేనకు మీడియా సపోర్ట్ లేదు? మీడియా సపోర్ట్ లేకపోయినా మీరు గ్రామస్థాయి వరకు వెళ్ళగలుగుతున్నారా?

నవీన్: సోషల్ మీడియాలో బలంగా ఉన్నా గ్రామ స్థాయిలోకి వెళ్లలేకపోతున్నాం. సమాజంలో మీడియా వ్యవస్థ చాలా ముఖ్యమైనది. ఇప్పుడు ఉన్న మీడియా వ్యవస్థలు అన్ని వివిధ పార్టీలకు అనుగుణంగా పనిచేస్తున్నాయి. నిజాన్ని ఏ మీడియా వ్యవస్థ చూపించడంలేదు. జనసేన పార్టీకి మీడియా సపోర్ట్ చాలా బలంగా అవసరం ఉంది.

శతఘ్ని న్యూస్: మీరు పార్టీ కొసం ఎంత మేరకు పనిచేశారు?

నవీన్: నేను రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో కార్యక్రమాలలో మరియు మా నియోజకవర్గంలో మరియు జిల్లా వ్యాప్తంగా ఒక బలమైన కార్యకర్తగా పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాను. అసెంబ్లీ ఎన్నికలే కాకుండా ఎమ్మెల్సి ఎన్నికలు, స్థానిక ఎన్నికల్లో కూడా గుంటూరు జిల్లా వ్యాప్తంగా ప్రచారంలో పాల్గొన్నాను.

కొనసాగింపు తదుపరి పేజీలో...

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 27 ఆగస్టు 2022



శతఘ్ని న్యూస్: 2024 లో ప్రజల తీర్పు ఎలా ఉండబోతోందని మీరు అనుకుంటున్నారు?

నవీన్: జనసేన పార్టీకి అవకాశం ఇవ్వబోతున్నారని అనుకుంటున్నాను. 2014, 2019లలో ఇరుపార్టీలకు అవకాశం ఇచ్చారు కానీ ఏ పార్టీ కూడా ప్రజల శ్రేయస్సు, వారి భవిష్యత్ కోసం పనిచేయలేదు. కేవలం కొన్ని వర్గాల వారికే దోచిపెడుతున్నారని ప్రజల్లో ఆలోచన వచ్చింది. అన్ని వర్గాలవారికి న్యాయం జరగాలంటే జనసేన పార్టీతోనే సాధ్యం అని ప్రజలు విశ్వసిస్తున్నారు. రానున్న ఎన్నికల్లో ఖచ్చితంగా జనసేన పార్టీకి పట్టం కడతారనేది నా అభిప్రాయం.

శతఘ్ని న్యూస్: శతఘ్ని న్యూస్ గురించి మీ అభిప్రాయం చెప్పండి?

నవీన్: రాష్ట్ర వ్యాప్తంగా జనసేన పార్టీలో పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తలు వారి కష్టాన్ని గుర్తించి వారి గురించి, వారి ఆలోచనా విధానం గురించి తెలియజేస్తున్న శతఘ్ని న్యూస్ టీం కు ప్రత్యేకంగా ధన్యవాదాలు. కష్టపడి పనిచేసిన కార్యకర్తలలో మీరు ఉత్తేజం నింపుతున్నారు నిజంగా ఇది చాల గొప్ప కార్యక్రమం.

శతఘ్ని న్యూస్: పాఠకులకు మరియు ప్రజలకు మీరిచ్చే సందేశం ఏమైనా ఉందా?

నవీన్: పాతిక కేజీల బియ్యం కోసం కాదు మన బిడ్డల పాతిక సంవత్సరాల భవిష్యత్ కోసం జనసేన పార్టీకి ఓటు వెయ్యండి. నిత్యం ప్రజల తరుపున పోరాడి, వారి సంక్షేమం గురించి ఆలోచించే నాయకుడికి ఓటు వేసి మన భవిష్యత్ ను మార్చుకుందాం. పవన్ రావాలి పాలన మారాలి అనే దానిని ప్రజల్లోకి బలంగా తీసుకు వెళ్దాం. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారు చెప్పే సరికొత్త ప్రజా ప్రభుత్వాన్ని స్థాపిద్దాం. జై జనసేన జై హింద్.

శతఘ్ని న్యూస్ అడగగానే మీ విలువైన సమయాన్ని మాకు కేటాయించి మేము అడిగిన ప్రశ్నలకు ఎంతో ఓపికగా సమాధానం చెప్పిన మీకు శతఘ్ని న్యూస్ టీం తరపున ధన్యవాదములు సోమిశెట్టి నవీన్ గారు. మరొకరితో జనసేనతో నా ప్రయాణంలో మళ్ళీ కలుద్దాం.